768) గౌళ

ప॥ త్రిజగముల నెరుగు దేవదేవుడు । అనుజునిజనకుడైన ఆదినారాయణుడు ॥

చ॥ గరుడనిమీద నెక్కి ఘనచక్రము చేబట్టి । పరమపదాననుండి పరతెంచి ।
మురిపేన కరి గాచి మొసలి దుంచినవాడు । అరుదైన ప్రతాపపు ఆదినారాయణుడు ॥

చ॥ కనకాంబరము గట్టి కౌస్తుభము మెడ బెట్టి । వెనువెంట శ్రీపతి సేవించుచుండగా ।
పనిపూని జయముతో పాంచజన్యము పట్టి । అనిశము గరుణించీ నాదినారాయణుడు ॥

చ॥ త్రిదశులు నుతియించ దిక్కులెల్లా నుల్లసిల్ల । ముదమున దాసులెల్లా మొక్కగాను ।
వదల కెల్లవారికి వరము లిచ్చీ వాడే । అదె శ్రీవేంకటవిభు డాదినారాయణుడు ॥